స్థలం: ,
తేదీ: .

**To,**

---------------------------
---------------------------
---------------------------
---------------------------

**From,**

--------------జిల్లా/ప్రాంతం వడ్డెరలు

గౌరవనీయులైన ---------------------------------------------------------------------------------------------- గారికి,

విషయం: ఉయ్యాలవాడ నరసింహారెడ్డి స్వతంత్ర పోరు ఆధారిత చారిత్రక సినిమాలో, నరసింహారెడ్డి కుడిభుజం, వడ్డే ఓబన్న పాత్ర లేకుండా రిలీజ్ చేయడాన్ని నిలిపివేయాలని వడ్డెర్లు విజ్ఞప్తి చేస్తున్నారు

సర్/మేడం,

సిపాయి తిరుగుబాటు కంటే ముందే, బ్రిటీషు వారిపై సీడెడ్ పాలెగాళ్ళు చేసిన స్వతంత్ర పోరులోని, ముఖ్యుడైన నొస్సం నరసింహారెడ్డి పోరాట చరిత్ర ఆధారంగా, **Based on True Story** అంటూ రూపొందించిన 'సైరా' చలన చిత్రంలో, వాస్తవాలను వక్రీకరించి, ప్రపంచ వ్యాప్తంగా అక్టోబర్ **2, 2019** న రిలీజ్ చేయడాన్ని, సామాజిక బాధ్యత కలిగిన పౌరులతో పాటు వడ్డేర్లు కూడా వ్యతిరేకిస్తున్నారని అధికారులకు తెలియ జేసుకుంటున్నాము.

గోసాయి వెంకన్న ఆశీస్సులతో, నరసింహారెడ్డి నాయకత్వంలో, సైన్యాధ్యక్షుడు వడ్డే ఓబన్న పరాక్రమ పటిమతో, బ్రిటీష్ వారికి ముచ్చెమటలు పట్టించిన వీరగాధలు, రేనాడులో అబాలగోపాలానికి తెలిసిన కధలే!

బ్రిటీష్ రికార్డులే కాదు, రేనాటి వాస్తవాలని మరియు జానపదాల్ని శోధించి తయారుచేసిన రీసెర్చ్ అంశాలను క్రోడీకరించి, బెంగుళూరు యూనివర్సిటీ వారు ముద్రించిన, 'రేనాటి సూర్యచంద్రులు' గ్రంధం కూడా ఇదే విషయాన్ని ధృవీకరించింది.

అయినప్పటికీ, 'సైరా' సినిమా రచయితలు ఈ పోరాట గాధలో, రామాయణంలో లక్ష్మణుని పోలిన పాత్ర వంటి వడ్డె ఓబన్నను విస్మరించి, కేవలం లాభాపేక్షతో, కధలో లేని మరియు ప్రాముఖ్యత లేని పాత్రలను సృష్టించి తీసిన 'సైరా' సినిమా రిలీజ్ ను నిలిపివేయాలని, దేశంలోని వడ్డెర్లందరూ, అన్ని సామాజిక వర్గాలకు సమ న్యాయం చేయవలసిన ప్రభుత్వాలను మరియు అధికారులను వేడుకుంటున్నారు.

ధన్యవాదములతో,

ఇట్లు,

----------------- జిల్లా/ప్రాంతం వడ్డెరలు

Note: 1. ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి వీర గాథకు, బైబిల్ వంటి గ్రంధం, 'రేనాటి సూర్యచంద్రులు' నుండి వడ్డె ఓబన్నకు సంబంధించిన క్లిప్పింగులను జత చేస్తున్నాము

2.----------------- జిల్లా/ప్రాంతం వడ్డెరల పేరు, ఫోన్ నంబర్ మరియు సంతకాలతో కూడిన పత్రాలను ఈ విజ్ఞప్తికి జత చేస్తున్నాము.